క్లుప్తంగా

సర్వేపై సమీక్ష

వెల్దండ: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా ఉప కార్యనిర్వహణాధికారి గోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వేపై కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే పకడ్బందీగా సర్వే చేయాలన్నారు. అనంతరం కార్యదర్శులతో వివరాలను సేకరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, ఎంపీఓ లక్ష్మణ్, సూపరింటెండెంట్ రేవంత్‌రెడ్డి, ఆయా గ్రామాల కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

తర్నికల్ తండాలో వైద్య శిబిరం

కల్వకుర్తి రూరల్: మండలంలోని తర్నికల్ తండాలో మహిత ఆస్పత్రి కల్వకుర్తి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం శుక్రవారం ఏర్పాటు చేశారు. 252 మందికి వైద్య, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు యశోద బాయ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో శిబిరం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సురేష్, ఎజాస్, కిరణ్, ప్రేమ్, అజర్, శివ, నరేష్, మాజీ సర్పంచులు సోమ్లా నాయక్, రాజు నాయక్ పాల్గొన్నారు.

ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతాం



తెలకపల్లి: పేదల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే కేశవులు గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని గట్టు రావిపాకులలో పార్టీ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ఘనత సీపీఐ పార్టీకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి రేనపల్లి రవీందర్, గ్రామశాఖ కార్యదర్శి గోడుగు విష్ణు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు పెంచాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: బీసీ రిజర్వేషన్‌లను 20 శాతం నుంచి 42 శాతానికి పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా నాయకుడు కాళ్ల నిరంజన్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో బీసీ సంఘం నాయకులు మౌలానా, గంగోజి. సుధాకర్ గౌడ్ శ్రీనివాసులు, గోదుగు రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఏటూరి జ్యోతికి నివాళి

కొల్లాపూర్: కోడేరు మండలం తీగలపల్లి గ్రామానికి చెందిన ప్రొఫెసర్, తెలుగుశాఖ అధ్యక్షుడు, ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్, పాఠ్య ప్రణాళిక సంఘం చైర్మన్ ఏటూరి జ్యోతి మృతిపై శుక్రవారం పలువురు ఉపాధ్యాయులు, సాహితీవేత్తలు, తెలుగు భాషాభిమానులు నివాళి అర్పించి సంతాపం ప్రకటించారు. వేదార్థం మధుసూదనశర్మ, గుడేలి శీనయ్య, ఆమనికృష్ణ, పరశురాముడు, వేముల కోటయ్య, మేనుగొండ కురుమయ్య, మోనావత్ రాందాసు, రాజు తదితరులు ఉన్నారు.

గుడి పునర్నిర్మాణంలో రాజకీయాలు తగదు

కొల్లాపూర్: ఈదమ్మ గుడి పునర్నిర్మాణం, అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనలో రాజకీయాలు తగదని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్‌యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు సందు రమేష్ అన్నారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈదమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. నాయకుల స్వార్థాలకు ఈదమ్మ గుడిని వేదికగా వాడుకోవద్దని కోరారు. విగ్రహ ప్రతిష్ఠతో పాటు, ఈదమ్మ జాతర నిర్వహణ వేడుకలను ఎవరికి వారు ఇష్టానుసారంగా ప్రకటించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆలయ పూజారులు, కైంకర్య సేవలు చేసే వారితో పాటు, రైతుసంఘాలన్నీ కలిపి సంయుక్తంగా నిర్ణయం తీసుకోవాలని సూచించారు. సమావేశంలో మండల, పట్టణ అధ్యక్షులు సాయికృష్ణగౌడ్, సత్యనారాయణగౌడ్, నాయకులు శ్రీరామ్‌యాదవ్, భాస్కర్‌గౌడ్, రమేష్‌యాదవ్, ఇమ్రాన్, నర్సింహ్మ, మహేష్ తదితరులున్నారు.

నియోజకవర్గ కమిటీ ఎన్నిక

కొల్లాపూర్: పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ కల్యాణ మండపంలో శుక్రవారం ఆవోపా జిల్లా అధ్యక్షుడు కోదండరాములు ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం(ఆవోపా) నియోజకవర్గ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడు సోమిశెట్టి ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి అర్థం రవి, కోశాధికారిగా కొండా నరేందర్, ఉపాధ్యక్షుడి చందనం శ్రీనివాసులు, తదితరులను ఎన్నుకున్నారు.





కల్వకుర్తిలో..



అచ్చంపేటలో వేంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ, భక్తులు



పెద్దకొత్తపల్లి మండలం తిర్మలాపూర్‌లో ..

గోవిందా.. గోవిందా

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా వైకుంఠ ఏకదశి పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం వేంకటేశ్వర స్వామి ఆలయాలతో పాటు పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోవింద నామస్మరణ మార్మోగింది. తెల్లవారుజాము నుంచే ఉత్తర ద్వారా దర్శనం చేసుకొని పునీతులయ్యారు. స్వామి దర్శనం కోసం బారులు తీరారు. నాగర్‌కర్నూల్ హౌజింగ్ బోర్డుకాలనీలో వేంకటేశ్వర దేవాలయంలో జిల్లా జడ్జి డి. రమేష్‌బాబు, జూనియర్ సివిల్ జడ్జి సబితలు స్వామివారిని దర్శించుకున్నారు. బిజినేపల్లి మండలంలోని పాలెం, వట్టెం వేంకటేశ్వరస్వామి దేవస్థానాలు భక్తులతో కిటకిటలాడాయి. పలు ఆలయాల్లో వ్రతాలు ఆచరించారు. అన్నదానం చేశారు. కొల్లాపూర్, కల్వకుర్తి, తెలకపల్లి, అచ్చంపేట, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, తిమ్మాజిపేట, తాడూరు, లింగాల, చారకొండలలో భక్తుల సందడి నెలకొంది.



నాగర్‌కర్నూల్ పూజలు చేస్తున్న జిల్లా జడ్జి రమేష్‌బాబు, జూనియర్ సివిల్ జడ్జి సబిత



లింగాల రామాలయంలో ..



సిర్సవాడలో సామూహిక వ్రతాలు



పాలెంలో వేంకటేశ్వరస్వామి, అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహిస్తున్న భక్తులు



పెంట్లవెల్లిలో..



కొల్లాపూర్ మండలం రామాపురంలో



నాగర్‌కర్నూల్‌లో వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిల్చున్న భక్తులు

పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు



బిజినేపల్లి సంక్రాంతి సంబరాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



కందనూలులో ముగ్గుల పోటీల్లో మహిళలు

సాక్షి, నెట్‌వర్క్: సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ముందస్తుగా శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వం పండగ సెలవులు ప్రకటించడంతో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఏర్పాటు చేశారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. బిజినేపల్లి మండలం కారుకొండ ప్రాథమికోన్నత పాఠశాలలో పతంగి పోటీలు నిర్వహించారు. కొడేరులో గ్లోబల్ అక్షర అభ్యాస పాఠశాలలో విద్యార్థులు హరిదాసు వేషధారణలో ఆకట్టుకున్నారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, బల్మూర్ మండలంలోని కొండనాగుల ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు రంగువల్లులు వేసి అలరించారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు పండుగ విశిష్టతను వివరించారు. నాగర్‌కర్నూల్, అచ్చంపేట, పెద్దకొత్తపల్లి, తెలకపల్లి, బిజినేపల్లి, తాడూరు, తిమ్మాజిపేట, వెల్దండలో నిర్వహించిన పతంగి, ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.



అచ్చంపేటలో బహుమతులు అందజేస్తున్న డాక్టర్ అనురాధ



కల్వకుర్తిలో..



తిమ్మాజిపేటలో..



వెల్దండ మండలం కొట్ర పాఠశాలలో..



బల్మూర్ డిగ్రీ కళాశాలలో ..

సమస్యలు పరిష్కరించండి



మన్ననూర్: విద్యా సంస్థలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తంను ఎస్ఎఫ్ఐ నాగర్‌కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యశ్వంత్, దాసరి కార్తీక్‌లు హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని కార్యాలయంలో వారు మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలోని పలు విద్యా సమస్యల గురించి ఆయనతో చర్చించారు. విద్యా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. అంతకు ముందు శాలువా, పూల బొకెతో సన్మానించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా వివేకానంద జయంతి

తాడూరు: మండలంలోని పలు పాఠశాలలో శుక్రవారం స్వామి వివేకానందుని జయంతిని నిర్వహించారు. హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గున్నారు.

తిమ్మాజిపేట: మండలంలోని ఆయా పాఠశాలలలో స్వామి వివేకానందుని జయంతిని పురస్కరించుకొని రంగోళి, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. స్వామి వివేకానంద కమిటీ అధ్యక్షుడు దాచేపల్లి వేణుగోపాల్, ఎంఈఓ సత్యనారాయణశెట్టి, ఏబీవీపీ మండల కన్వీనర్ వెంకటేష్, విజయ్, సత్యం, శ్రీను, రామకృష్ణ, యువరాజ్, నవీన్, జయరాం,మహేష్, శివ, విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సేవలు అవసరం

మన్ననూర్: గిరిజన కో–ఆపరేటివ్ సంస్థలో (జీసీసీ) వివిధ హోదాలలో విధులు నిర్వహించి పదవి విరమణ చేసిన విశ్రాంత ఉద్యోగుల సేవలు సంస్థకు ఎంతో అవసరమని జీసీసీ డివిజనల్ మేనేజర్ (డీఎం) ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మన్ననూర్‌లోని జీసీసీ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులతో సంస్థ కార్యాలయం ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ అభివృద్ధి కోసం విశ్రాంత ఉద్యోగులతో తరుచుగా సమావేశాలు ఏర్పాటు చేసి సూచనలు సలహాలు తీసుకోవాలని కోరారు. చెంచుల జీవనోపాధితో పాటు వారికి ఉపాధి కల్పించేందుకు గానూ అటవీ ఫలసాయం మొక్కలను పెంచేందుకు ప్రభుత్వం సమాలోచనలు చేస్తుందన్నారు. సంస్థ ఉద్యోగులు పదవి విరమణ చేసిన తర్వాత మొదటి సారి కార్యాలయానికి వచ్చిన డీఎంను వారు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సంతోష్ కుమార్, విశ్రాంత ఉద్యోగులు వెంకటరమణ, సాయిబాబు, శ్రీనివాసులు, బాల్‌రెడ్డి, జీసీసీ సిబ్బంది రూప్లా నాయక్, రమణ, బద్రు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

చారకొండ: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని మాజీ జెడ్పీటీసీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా టోర్నమెంట్‌ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, మండల అధ్యక్షుడు బాల్‌రాంగౌడ్ హాజరై టోర్నీని ప్రారంభించారు. అంతకుముందు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, నిర్వాహకులు, శివ, నరేష్, కిరణ్, బద్రి, ఆంజనేయులు క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీలోని విద్యానగర్ కాలనీలో అమృత్ 2.0 పనులలో భాగంగా నూతన వాటర్ ట్యాంక్‌ను నిర్మిస్తున్నారు. శుక్రవారం వాటర్ ట్యాంకు పనులను మున్సిపల్ చైర్మన్ సత్యం అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. వైస్ చైర్మన్ షాహెద్, నాయకులు, కాలనీవాసులు ఉన్నారు.

పశుసంపదను కాపాడుకుందాం

తాడూరు: పశుసంపదను కాపాడుకుందాం పశువైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఆకునెల్లికుదురులో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు.దూడలకు నట్టల మందు నివారణ మందులను పంపిణీ చేశారు.

చైనా మాంజాలు అమ్మితే చర్యలు



అచ్చంపేట రూరల్: ఎక్కడైనా చైనా మాంజాలు అమ్మితే చర్యలు తప్పవని ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ బాలకిష్టయ్య హెచ్చరించారు. శుక్రవారం అచ్చంపేటలోని పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. నైలాన్ సింథటిక్ దారాలతో తయారు చేసే చైనా మాంజాలతో మనుషులతో పాటు ఎగిరే పక్షులకు ప్రమాదకరమన్నారు. కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రూ. 50వేలు వితరణ

కొల్లాపూర్ రూరల్: మండలంలోని రామాపురం సమీపంలో గుట్టపై వెలిసిన వేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో భక్తుల సౌకార్యార్థం తాగునీటి ట్యాంకు, నిర్మాణం, పైపులైన్ నిమిత్తం కుడికిల్ల గ్రామానికి చెందిన బందని కవిత, శంకర్ దంపతులు రూ.50వేలు వితరణ చేశారు. అదే విధంగా రామాపురం గ్రామానికి చెందిన హోటల్ చంద్రయ్య, స్వామి వారి ఆలయానికి సౌండ్ సిస్టమ్ నిమిత్తం రూ.20 వేలు ఇచ్చారు.

మీసేవ అభ్యర్థులకు రాత పరీక్ష

నాగర్‌కర్నూల్: పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మీ సేవ కేంద్రం కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్ పర్యవేక్షణలో రాత పరీక్ష నిర్వహించారు. 11 మంది అభ్యర్థులు హాజరయ్యారు. సూపరింటెండెంట్ శోభ, చెన్న కిష్టన్న, ఈడీఎం నరేష్, ఆర్ఐ నజీర్ పాల్గొన్నారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో ఒకరికి జైలు

కల్వకుర్తి టౌన్: మద్యం తాగి వాహనాలను నడిపిన ఒకరికి జరిమానాతో పాటుగా జైలుశిక్ష విధించిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలో రెండు రోజుల కిందట డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు చేపట్టగా పట్టణానికి చెందిన నవీన్ పట్టుబడ్డాడు కోర్టులో హాజరుపర్చగా రెండు రోజుల జైలుశిక్షతో పాటుగా, రూ.100 ఫైన్ జడ్జి కావ్య విధించారు.

బస్టాండులో వ్యక్తి మృతి

కొడేరు: మండల కేంద్రంలోని బస్టాండులో వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తెలుగు వెంకటస్వామి(53) కట్టెలు తీసుకొచ్చేందుకు బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి వస్తుండగా బస్టాండులో స్పృహ తప్పి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. కుమారుడు జాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోకారి తెలిపారు.

పరస్పర దాడులు: కేసు నమోదు

వెల్దండ: మండలంలోని ఎంజీ కాలనీ తండాకు చెందిన రాత్లవత్ రామచంద్రనాయక్ కోడలు, కుమార్తెలు శుక్రవారం పరస్పరం దాడులు చేసుకున్న ఘటనలో ఇరువురిపై కేసు నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం కుటుంబ సమస్య విషయమై పోలీస్‌స్టేషన్ సమీపంలో ఇరువురు మాట్లాడుతూ పరస్పరం దాడులు చేసుకున్నారు. ఇరువురి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ కురుమూర్తి తెలిపారు.

మనస్తాపంతో ఆత్మహత్యాయత్నం

లింగాల: భూ వివాదంలో కుటుంబ సభ్యులు మందలించారని మనస్తాపంతో మండలంలోని కోమటికుంటకు చెందిన మల్లయ్య శుక్రవారం ఆత్మహత్యాయత్నం చేశాడు. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం మూడు రోజుల కిందట భూమి విషయంతో అతని తల్లి, సోదరుడు మందలించడంతో క్షణికావేశానికి గురై ఒంటిపై మంచి నూనె పోసుకొని నిప్పంటించుకున్నాడు. కుటుంబసభ్యులు బాధితుడిని నాగర్‌కర్నూల్ ఆస్పత్రికి తరలించారు. మల్లయ్య భార్య కాశమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వివాహిత అదృశ్యం: కేసు నమోదు

నాగర్‌కర్నూల్ క్రైం: వివాహిత అదృశ్యమైన ఘటనలో కేసు నమోదైనట్లు ఎస్ఐ గోవర్ధన్ శుక్రవారం తెలిపారు. మండలంలోని గన్యాగుల గ్రామానికి చెందిన మంజుల ఈనెల 9న కూతురు, కుమారుడిని తీసుకుని ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లింది. కుటుంబసభ్యులు ఎంత వెతికినా ఆమె ఆచూకి తెలియకపోవడంతో శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గడ్డివాము దగ్ధం

లింగాల: మండల కేంద్రానికి సమీపంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకొని గడ్డివాము దగ్ధమైన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రైతు నేనావత్ నిరంజన్ వ్యవసాయ పొలంలో పశుగ్రాసాన్ని నిల్వ చేయగా గుర్తు తెలియని వ్యక్తులు పొలంలో ఉన్న చెత్తచెదారానికి నిప్పంటించడంతో ప్రమాదవశాత్తు పశుగ్రాసానికి అంటుకొని పూర్తిగా కాలిపోయింది.

ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి



నాగర్‌కర్నూల్‌రూరల్: రియల్ ఎస్టేట్ గుప్పిట్లో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాలని శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు మాట్లాడుతూ అచ్చంపేట పట్టణంలోని నాగర్‌కర్నూల్ రోడ్డు వైపున ఈద్గా దగ్గర ఉన్న సర్వే నంబరు 293లో నాలుగు ఎకరాల 32 గుంటల ప్రభుత్వ భూమిని తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ప్రైవేటు వ్యక్తుల పేరున పట్టా చేయించుకుని అన్యాక్రాంతం చేశారని ఆరోపించారు. తప్పుడు పట్టా చేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూమిని స్వాధీనం చేసుకుని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శంకర్ నాయక్, లక్ష్మణ్, శివవర్మ, తారసింగ్, మధు, సురేష్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ సమ్మాన్‌నిధికి రెన్యూవల్ చేసుకోవాలి

మన్ననూర్: పీఎం కిసాన్ సమ్మాన్‌నిధి పథకానికి సంబంధించి అర్హులైన రైతులు రెన్యూవల్ చేసుకోవాలని మన్ననూర్ ఇన్‌చార్జ్ ఏఈఓ ముంతాజ్ పేర్కొన్నారు. స్థానిక రైతు వేదిక వద్ద శుక్రవారం రైతుల ఐరిష్ తీసుకొని వివరాలు నమోదు చేసుకున్నారు. పంట పెట్టుబడి సాయంగా కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రూ. 6,000 అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో రైతులు కృష్ణయ్య, గోపాల్, కృష్ణయ్య, ద్వాలీ తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా షుగర్ పరీక్షలు

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని లయన్ డయాగ్నొస్టిక్ సెంటర్‌లో మాజీ గవర్నర్ నరేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం రోగులకు ఉచితంగా మధుమేహం పరీక్షలు నిర్వహించారు. 105 మందికి ఉచితంగా మధుమేహం పరీక్షలు చేశారు. క్యాంపు కోఆర్డినేటర్ సంపత్ కుమార్, సురేందర్ రెడ్డి, లింగయ్య, రమేష్, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రయాణికుల ఫోన్లు చోరీ: కేసు నమోదు

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో ముగ్గురి ప్రయాణికుల ఫోన్లు చోరీకి గురైన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం బొప్పల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య హైదరాబాద్ వెళ్లేందుకు జిల్లా కేంద్రానికి వచ్చాడు. కొంచెం సమయానికి జేబులో ఫోన్ లేకపోవడంతో దొంగలు ఎత్తుకెళ్లినట్లు భావించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అదేవిధంగా మరో ఇద్దరి ప్రయాణికుల ఫోన్లు చోరీకి గురయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

వెల్దండ: మండలంలోని నారాయణపూర్‌లో శుక్రవారం సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ సర్పంచులు గోపాల్‌నాయక్, అంజినాయకులు ప్రారంభించారు.

మంత్రి క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా



కొల్లాపూర్‌లో మంత్రి క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఆశవర్కర్లు

కొల్లాపూర్: పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం నుంచి మంత్రి జూపల్లి కృష్ణారావు క్యాంపు కార్యాలయం వరకు శుక్రవారం ఆశవర్కర్లు పాదయాత్రగా వెళ్లారు. అక్కడ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడారు. కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలన్నారు. పలు అంశాలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రి క్యాంపు కార్యాలయ ఉద్యోగి రమేష్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఆశవర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు కళావతి, ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, శివలీల, గౌరమ్మ, సుజాత, లక్ష్మీదేవి, వకులాదేవి, వెంకటమ్మ, మమత తదితరులు ఉన్నారు.

హామీలు నెరవేర్చాలి

కల్వకుర్తి రూరల్: ఆశవర్కర్లు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆశ కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం, పండుగ సెలవులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి పరశురాములు, స్వప్న, రఫికా సుల్తానా, చంద్రకళ, నర్మద, సుభద్ర, అనిత, మాధవి పాల్గొన్నారు.



కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట